Registered No. HSE / 49 [ Price : Rs. 1-05 Piase]

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV- A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

NO. 4] HYDERABAD, FRIDAY, SEPTEMBER 5, 2014

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 5th September, 2014.

**L.A. BILL No.4 of 2014.**

**A BILL TO PROVIDE TO COMPLY WITH THE DIRECTIONS OF THE HON' BLE SUPREME COURT OF INDIA IN ITS JUDGEMENT IN W.P.NO.310 OF 1996 DT:22.9.2006 IN PRAKASH SINGH VS.UNION OF INDIA REGARDING POLICE REFORMS AND MATTERS CONNECTED THEREWITH OR INCIDENTAL THERETO.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty–fifth Year of the Republic of India as follows:-

## CHAPTER-I

Short title, extent and commencement.

1. (1) This Act may be called the Andhra Pradesh Police (Reforms) Act, 2014;

(2) It extends to the whole of the State of Andhra Pradesh;

(3) It shall be deemed to have come into force with effect from the 20th July, 2014.

Definitions

2. (1) In this Act, unless the context otherwise requires,–

(a) " Government" means the State Government;

(b) " Police Officer" means any member of the Andhra Pradesh Police and includes an Indian Police Service (IPS) officer working in connection with the affairs of the State and the Andhra Pradesh Police;

(c) " State" means the State of Andhra Pradesh;

Central Act 2 of 1974. Central Act .45 of 1860.

(2) Words and expressions used in the Act, but not defined specifically shall have the same meaning as provided in the Code of Criminal Procedure, 1973 and the Indian Penal Code, 1860.

## CHAPTER – II

## TERM OF OFFICE OF DIRECTOR GENERAL OF POLICE AND OTHER POLICE OFFICERS.

Selection, appointment and term of DGP.

3. (1) The Government shall appoint the Director General of Police (HoPF) from amongst the three senior most Police Officers of the Department empanelled by the Union Public Service Commission for the post of Director General of Police(HoPF), having regard to length of service, very good record and range of experience for heading the Police Force.

(2) Notwithstanding anything contained in the Service Rules governing the post, the Director General of Police appointed under sub-section (1) shall hold the post for a minimum period of two years, irrespective of the date of his/her retirement on attaining the age of superannuation.

(3) The Director General of Police may be relieved of his/her responsibilities under the following circumstances, namely, –

(a) on conviction by a court of law in a criminal offence or in a case of corruption;

(b) on punishment of dismissal, removal or compulsory retirement from service or of reduction to a lower post awarded under the provisions of the All India Services (Discipline and Appeal) Rules or any other relevant Rules;

(c) on incapacitation by physical or mental illness or otherwise becoming unable to discharge his/her functions;

(d) on appointment to any other post either under the State Government or Central Government, with his/her consent for such posting;

(e) on other administrative grounds to be recorded in writing.

Repeal of Ordinance No.1 of 2014.

4. The Andhra Pradesh Police (Reforms) Ordinance, 2014 is hereby repealed.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Hon' ble Supreme Court while considering the far reaching changes that had taken place in the country after the enactment of the Indian Police Act, 1861 and absence of any comprehensive review at the national level police system after independence despite radical changes in the political, social and economic situation in the country, and after perusing various reports pertaining to the same, have given certain directions to the Central, State Governments and Union Territories for compliance till framing of appropriate legislations.

The Hon' ble Supreme Court of India inter-alia stated that Article 32 read with Article 142 of the Constitution of India empowers the Supreme Court to issue such directions as may be necessary for doing complete justice in any cause or matter. It has further stated that all authorities are mandated by Article 144 of the Constitution to act in aid of the orders passed by the Supreme Court. One of the directions given by the Hon' ble Supreme Court is on selection on minimum tenure of DGP to be complied with by the State Government.

It has therefore been decided to provide the same by way of undertaking a legislation.

### SELECTION AND MINIMUM TENURE OF D.G.P.

The Director General of Police shall be selected by the State Government from amongst the five senior most Police officers of the Department who have been empanelled for promotion to that rank by the Union Public Service Commission on the basis of their length of service, very good record and range of experience for heading the police force. Once he has been appointed for the post, he should have

a minimum period of two years irrespective of the date of his retirement on attaining the age of superannuation. The Director General of Police can be relieved of his responsibilities by the State Government acting in consultation with the State Security Commission consequent upon any action taken against him under the All India Services (Discipline and Appeal) Rules or following his conviction in a Court of Law in criminal offence or in a case of corruption or if he is otherwise incapacitated from discharging his duties. No orders have been issued by the State Government in this regard. Hence, it is proposed to have a panel of five senior most officers in panel to be prepared by UPSC.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Police (Reforms) Ordinance, 2014 (A.P. Ordinance No.1 of 2014) was promulgated by the Governor on the 20th July, 2014.

Subsequently, the Government have decided to appoint the Director General Police (HoPF) from amongst three (3) senior most Police Officers of the department instead of five (5) senior most Police Officers of the department.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**NARA CHANDRABABU NAIDU**
CHIEF MINISTER

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh Police (Reforms) Bill, 2014, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**NARA CHANDRABABU NAIDU**
CHIEF MINISTER

**K. SATYANARAYANA RAO,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2014 సెప్టెంబర్ 5వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2014 లోని 4వ శాసనసభ బిల్లు

**పోలీసు సంస్కరణలకు సంబంధించి ప్రకాశ్ సింగ్ వర్సస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో 22-9-2006 తేదీ గల 1996లోని రిట్ పిటిషన్ (డబ్ల్యు.పి) నెం. 310లో గౌరవనీయ భారత సర్వోన్నత న్యాయస్థానము తన యొక్క తీర్పులో ఇచ్చిన ఆదేశాలను పాటించుటకై మరియు వాటికి సంబంధించిన, మరియు ఆనుషంగికమైన విషయములను నిబంధించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు అరవై ఐదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

అధ్యాయము-1

1.(1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ పోలీసు (సంస్కరణల) చట్టము, 2014 అని పేర్కొన వచ్చును. సంగ్రహనామము, విస్తరణ, ప్రారంభము.

(2) ఇది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికి విస్తరించును.

(3) ఇది, 2014, జూలై 20వ తేదీ నుండి అమలులోనికి వచ్చినట్లు భావించవలెను.

2.(1) ఈ చట్టములో సందర్భమును బట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,- నిర్వచనములు.

(ఎ) "ప్రభుత్వము" అనగా రాష్ట్ర ప్రభుత్వము అని అర్థము;

(బి) "పోలీసు అధికారి" అనగా ఆంధ్రప్రదేశ్ పోలీసులోని ఎవరేని సభ్యుడు అని అర్థము, మరియు ఈ పదపరిధి యందు రాష్ట్రం మరియు ఆంధ్రప్రదేశ్ పోలీసు వ్యవహారాలకు సంబంధించి పనిచేస్తున్న భారత పోలీసు సర్వీసు (ఐ.పి.ఎస్) అధికారి కూడా చేరియుందురు;

(సి) "రాష్ట్రం" అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అని అర్థము;

(2) ఈ చట్టములో ఉపయోగించబడి, నిర్దిష్టంగా నిర్వచింపబడని పదములు మరియు పదబంధములు క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 మరియు భారత శిక్షా స్మృతి, 1860లో ఇవ్వబడిన అర్థములనే కలిగియుండును.

1974లోని 2వ కేంద్ర చట్టము. 1860లోని 45వ కేంద్ర చట్టము.

## అధ్యాయము-2

## పోలీసు డైరెక్టరు జనరలు మరియు ఇతర పోలీసు అధికారుల పదవీ కాలావధి

పోలీసు డైరెక్టరు జనరలు యొక్క ఎంపిక, నియామకం మరియు పదవీ కాలావధి.

3.(1) పోలీసు డైరెక్టరు జనరలు పదవి (హెచ్.ఒ.పి.ఎఫ్)-నిమిత్తం పోలీసు దళానికి నేతృత్వం వహించుట కొరకు దీర్ఘకాలిక సర్వీసు, ఉత్తమమైన రికార్డు మరియు అత్యధిక అనుభవమును దృష్టిలో పెట్టుకొని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషను జాబితా నుండి ఒకరిని పోలీసు డైరెక్టరు జనరలు (హెచ్.ఒ.పి.ఎఫ్)గా నియమించవలెను.

(2) పదవికి నిబంధిస్తున్న సేవా నియమములలో ఏమి ఉన్నప్పటికిని, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నియామకం చేయబడిన పోలీసు డైరెక్టరు జనరలు పదవీ విరమణ వయస్సు వచ్చిన మీదట అతను/ఆమె యొక్క పదవీ విరమణతో నిమిత్తం లేకుండా కనీసం రెండు సంవత్సరముల కాలావధిపాటు పదవియందుండవలెను.

(3) పోలీసు డైరెక్టరు జనరలు ఈ క్రింది పరిస్థితులలో, అవేవనగా:-

(ఎ) క్రిమినలు అపరాధములో లేదా అవినీతి కేసులో న్యాయస్థానముచే దోషస్థాపన జరిగిన మీదట;

(బి) అఖిల భారత సర్వీసుల (క్రమశిక్షణ మరియు అపీలు) నియమములు లేదా ఏదేని ఇతర సంబంధిత నియమముల యొక్క నిబంధనల క్రింద బర్తరఫు, తొలగింపు లేదా నిర్బంధ పదవీ విరమణ లేదా క్రిందిస్థాయి పదవికి తగ్గించుట వంటి శిక్షకు గురియైన మీదట;

(సి) అతను/ఆమె తన కృత్యములను నిర్వర్తించుటకు శారీరక లేదా మానసిక వ్యాధి వలన లేదా ఇతర విధంగా అసమర్ధులైన మీదట;

(డి) రాష్ట్రప్రభుత్వం క్రింద లేదా కేంద్రప్రభుత్వం క్రింద నియామకం కొరకుగాను అతను/ఆమె యొక్క సమ్మతితో ఏదేని అట్టి ఇతర పదవికి నియామకం జరిగిన మీదట;

(ఇ) వ్రాతపూర్వకముగా రికార్డు చేయబడిన ఇతర పరిపాలన కారణాలపై

అతను/ఆమె యొక్క బాధ్యతల నుండి వైదొలగవలెను.

2014లోని 1వ అధ్యాదేశము రద్దు.

4. ఆంధ్రప్రదేశ్ పోలీసు (సంస్కరణల) అధ్యాదేశము, 2014ను ఇందుమూలముగా రద్దు చేయడమైనది.

**నారా చంద్రబాబునాయుడు**

ముఖ్యమంత్రి

## ఉద్దేశాలు - కారణాలు

భారత పోలీసు చట్టము, 1861 చేసిన తర్వాత దేశంలో జరిగిన విస్తారమైన మార్పుల ప్రభావమును మరియు దేశంలో రాజకీయ, సామాజిక మరియు ఆర్థిక పరిస్థితిలో తీవ్రమైన మార్పులు వచ్చినప్పటికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జాతీయ స్థాయిలో పోలీసు వ్యవస్థనందు ఎటువంటి సమగ్ర సమీక్ష చేయలేదన్న విషయాలను గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం పరిశీలిస్తూ, మరియు వాటికి సంబంధించిన వివిధ నివేదికలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత, తగిన శాసనాలను రూపొందించేంత వరకు పాటించు నిమిత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు కొన్ని ఆదేశాలను జారీచేసింది.

ఇతర విషయములతోపాటు, ఏదేని వ్యాజ్యం లేదా విషయంలో పూర్తి న్యాయాన్ని అందించుట కొరకు అవసరమగునట్టి ఆదేశములను జారీచేయుటకై భారత రాజ్యాంగపు 142వ అనుచ్ఛేదంతోపాటు 32వ అనుచ్ఛేదం సర్వోన్నత న్యాయస్థానమునకు అధికార మిస్తున్నదని గౌరవనీయ భారత సర్వోన్నత న్యాయస్థానం తెలియజేసింది. అంతేకాకుండా, సర్వోన్నత న్యాయస్థానం జారీచేసిన ఉత్తర్వులకు అనుగుణంగా వ్యవహరించడానికి రాజ్యాంగపు 144వ అనుచ్ఛేదము ద్వారా ప్రాధికారులందరు ఆజ్ఞాబద్ధులై ఉండాలని తెలియజేసింది. రాష్ట్ర ప్రభుత్వం పాటించవలసిన పోలీసు డైరెక్టరు జనరలు (డి.జి.పి) ఎంపిక, కనీస పదవీకాలావధి అనేది గౌరవనీయ భారత సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలలో ఒకటిగా ఉంది.

అందువల్ల, శాసనం చేయడం ద్వారా సదరు విషయాన్ని నిబంధించుటకు నిర్ణయించడమయినది.

**<u>పోలీసు డైరెక్టరు జనరలు (డిజిపి) ఎంపిక, కనీస పదవీ కాలావధి</u>**

పోలీసు దళానికి నేతృత్వం వహించటానికి దీర్ఘకాలిక సర్వీసు, ఉత్తమమైన రికార్డు మరియు అత్యధిక అనుభవం ప్రాతిపదికపై పోలీసు డైరెక్టరు జనరలు పదవి నిమిత్తం యూనియను పబ్లిక్ సర్వీసు కమీషన్ ద్వారా జాబితా నుండి ఎంపిక కాబడిన పోలీసు శాఖ యొక్క ఐదుగురు అత్యంత సీనియరు పోలీసు అధికారులలో నుండి రాష్ట్ర ప్రభుత్వం ఒకరిని ఎంపిక చేయవలెను. ఆ పదవికి అతను ఒకసారి నియామకమైనపుడు పదవీ

విరమణ వయస్సు వచ్చిన మీదట అతని పదవీ విరమణ తేదీతో నిమిత్తం లేకుండా కనీసం రెండు సంవత్సరముల కాలావధిపాటు పదవియందుండవలెను. పోలీసు డైరెక్టరు జనరలు, అఖిల భారత సర్వీసుల (క్రమశిక్షణ మరియు అపీలు) నియమముల క్రింద అతనిపై ఏదేని చర్య తీసుకున్న పర్యవసానంగా లేదా క్రిమినలు అపరాధములో లేదా అవినీతి కేసులో న్యాయస్థానముచే దోషస్థాపన జరిగిన మీదట లేదా అతని విధులను నిర్వర్తించుటకు అతను ఇతరత్రా అసమర్థుడైనచో రాష్ట్ర భద్రతా కమీషనును సంప్రదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అతని యొక్క బాధ్యతల నుండి వైదొలగవలెను. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులు జారీచేయనవసరం లేదు. కాబట్టి, యు.పి.ఎస్.సి. ద్వారా తయారు చేయవలసిన జాబితాలో ఐదుగురు అత్యంత సీనియరు అధికారుల జాబితా ఉండవలెనని ప్రతిపాదించడమయింది.

రాష్ట్ర శాసనమండలి అప్పట్లో అధివేశనావసానమై సమావేశములో లేనందున, పై నిర్ణయమును వెంటనే అమలుపరచవలెనని. నిర్ణయించినందుననూ, గవర్నరుగారు 2014, జూలై 20వ తేదీన ఆంధ్రప్రదేశ్ పోలీసు (సంస్కరణల) అధ్యాదేశము, 2014 (2014లోని 1వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను జారీచేశారు.

తదనంతరం, పోలీసు శాఖ యొక్క ఐదుగురు అత్యంత సీనియరు అధికారులలో నుండి పోలీసు డైరెక్టరు జనరలును నియామకం చేయడానికి బదులుగా ఆ శాఖ యొక్క ముగ్గురు అత్యంత సీనియరు అధికారులలో నుండి నియామకం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ బిల్లు, సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశపెట్టుటకు మరియు పైన పేర్కొన్న నిర్ణయమును అమలుపరచుటకు ఉద్దేశించబడింది.

నారా చంద్రబాబునాయుడు

ముఖ్యమంత్రి

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.

ఆంధ్రప్రదేశ్ పోలీసు (సంస్కరణల) బిల్లు, 2014ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

నారా చంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి

కె.సత్యనారాయణ రావు
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి ( ఇన్‌చార్జి )

PRINTED AND PUBLISHED BY THE COMMISSIONER OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH, HYDERABAD.